ప్రజాశక్తి
శుక్రవారం 22 సెప్టెంబర్ 2023
5



మధ్య డెల్టాలో మొసలి కలకలం

ప్రజాశక్తి-ఆత్రేయపురం


బొబ్బర్లంక మధ్య కాలువలో మొసలి

గోదావరి ఎగువ నుంచి నీటి ప్రవాహానికి మధ్య డెల్టా కాలువలోకి గురువారం మొసలి కొట్టుకొచ్చింది. ఇది స్థానికుల కంట పడింది. దీంతో పరివాహక ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మొసలి మధ్య డెల్టా పరిధిలోగల ముక్తేశ్వరం, అమలాపురం, పి.గన్నవరం కాలువల్లోకి నీటి వరవడికి ప్రవేశించే అవకాశంఉందని స్థానికులు అంటున్నారు. మండలం గ్రామాల ప్రజలు కాలువలో గణపతి విగ్రహాల నిమజ్జనం చేయరాదని ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు.అధికారుల పర్యవేక్షణ లేకుండా కాలువలోకి ఎవ్వరూ దిగవద్దని ఆయన పేర్కొన్నారు.

ఆరోగ్య సురక్ష సర్వేను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం అమరా వతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి 26 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరె న్స్ నిర్వహించి సుస్థిరాభి వృద్ధి లక్ష్యాల సాధన, పాఠశాల విద్య, జగనన్న కాలనీలో గృహాలకు ఎలక్ట్రిసిటీ, వాటర్ కనెక్షన్లు ఏర్పాటు, గ్రామ వార్డు సచివాలయ స్పందన, గడప గడపకు మన ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమాల పురోగతిపై సమీక్షిం చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికా రులను ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్వేను వేగవంతం చేసి గ్రామాల్లో దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులను, అనారోగ్య పరిస్థితులను గుర్తించి యాప్ లో నమోదు చేస్తూ ఈనెల 30 నుంచి ప్రారంభం కానున్న వైద్య శిబిరాలలో వైద్య చికిత్సలు నిర్వహించాలని ఆదేశించారు.వైద్య ఆరోగ్యశాఖ- స్త్రీ శిశు సంక్షేమ శాఖ కన్వర్జెన్సీతో పోషకాహార లోపా లు రక్తహీనతతో ఉన్న బాలింతలు గర్భిణులు, చిన్నారులను గుర్తించి స్క్రీనింగ్ నిర్వహిస్తూ ఆరోగ్య


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

స్థితిగతులపై అధ్యయనం చేయాలన్నారు. జగనన్న గోరుముద్ద, సంపూర్ణ పోషణ, తదితర పోషకాహార లోపాలు సరిదిద్దే కార్యక్రమాల ద్వారా ఆయా లోపాలను సరిదిద్ద డంతోపాటు ఆరోగ్యపరంగా అందించాల్సిన చికిత్సలను ఇమ్యునైజేషన్ ప్రక్రియలను సకాలంలో నిర్వహించి సుస్థిరాభి వృద్ధి లక్ష్యాల సాధన దిశగా కృషిచేయాలన్నారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులలో ఎదుగుదల లోపాలను గుర్తించి సరిచేస్తూ ప్రాథమిక విద్య నేర్వడానికి సమయాత్త పరచాలని ఆదేశించారు గర్భిణుల్లో పోషకాహార లోపాలను రక్తహీనతను సరిదిద్దుతూ సుఖ ప్రసవాలు నిర్వహించుకునేలా పటిష్టమైన ప్రసవ ప్రణాళికలను రచించి పక్కాగా అమలు పరచాలన్నారు. ఆశాలు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీలు,వాలంటీర్లు గృహ సందర్శనలో ప్రజలు హైజినిక్ వాతావరణంలో ఆరోగ్యవంతంగా జీవించే విధానాలపై అవగాహన పెంపొందించాలన్నారు. వ్యవ సాయ పరంగా ఈనెలాఖరు నాటికి ఇకెవైసి ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న కాలనీలో నిర్మించిన గహాలకు పూర్తిస్థాయిలో విద్యుత్, వాటర్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెసి ఎస్.నుపూర్ అజయ్, సిపిఒ వెంకటేశ్వర్లు, గ్రామ వార్డు సచివాలయం నోడల్ అధికారి కె.భీమేశ్వరరావు గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి సిహెచ్.బాబూరావు, డ్వామా పీడీ ఎస్.మధుసూ దన్, డిపిఒ వి.కృష్ణకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసు బాబు, డిఎంఅండ్‌హెచ్ఒ ఎం.దుర్గారావు దొర, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ సిహెచ్ఎన్‌వి.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విఒఎల సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి-అమలాపురం

ఎపి వెలుగు విఒఎల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం డిఆర్‌డిఎ పీడీకి వినతిపత్రం అందజేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కె.కృష్ణవేణి మాట్లాడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అనేక మండలాల్లో 13 నెలలు పెండింగ్ వేతనాలు వేయలేదని టెక్నికల్ సమస్యలు పేరుతో నెలలు తరబడి పెండింగ్ ఉంటుందని అలాగే పాత బకాయిలే కాక విఒఎ సుమారు 7 నెలలుగా వేతనాలు రావడం లేదని జిల్లా అంతా ఏడు నెలలు వేతనాలు రాక వివోఏలు ఇబ్బంది పడుతున్నారని తక్షణం వాటిని చెల్లించాలని చెప్పి ప్రభుత్వం డిమాండ్ చేశారు. అలాగే లోకోస్ యాప్ లో అనేక చోట్ల గ్రూపులు మెర్జ్ చేశారని గ్రూపుల మెర్జ్ చేయడం ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే నాణ్యమైన సెల్ ఫోన్లు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ. జ్యోతి జిల్లా అధ్యక్షురాలు ప్రధాన కార్యదర్శి పాము వెంకటలక్ష్మి, పి.సంతోషి, సుబ్బలక్ష్మి, జి.వరలక్ష్మి, టి. శ్రీదేవి, పి.వెంకటలక్ష్మి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు. డిమాండ్లు..1) కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి.2) హెచ్.ఆర్ పాలసి అమలు చేయాలి. 3) రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.4) విఒ ల మెర్జ్ ఆపాలి, అన్ని రకాల


వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

బకాయిలు చెల్లించాలి.5) లోకో యాప్ వర్క్ కోసం 5 జి మొబైల్ ప్రభుత్వమే ఇవ్వాలి.6) వాలంటీర్ ఐడితో విఒఎ తో పనిచేయించరాదు. విఓఎ ఐడి ద్వారా పనిచేయించాలి.7) 15 సంఘాల లోపు ఉన్న విఓఏ లకు వేతనాలు చెల్లించాలి.8) విఒఎ మెర్జ్ వలన ఉపాధి కోల్పోయిన విఓఏ లకు నష్ట పరిహారం ఇవ్వాలి. 9) మహిళా మార్టులలో సరుకుల కొనుగోలుకై టార్గెట్ ఇచ్చే పద్ధతి రద్దుచెయ్యాలి. 10) కూరగాయలు, ఆకుకూరల విత్తనాలు, గొర్రెలు, మేకలు, కోళ్ళు , గేదెలు లాంటివి పొదుపుసంఘాల మహిళల బలవంతంగా కొనిపించే పద్ధతి ఆపాలి.

'రిలయన్స్'క్విజ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ నందు గురువారం రిలయన్స్ ధీరుబాయి అంబానీ క్విజ్-2023 పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిలయన్స్ పరిశ్రమల వారి తమ సామాజిక కార్యక్రమాల్లో భాగంగా విద్యా, వైద్య రంగాలలో అనేక కార్యక్రమాలు నిర్వహణతో పాటు గా క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని అలవర్చి బహుమతులు అందజేయడం అభినందనీయమన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి నుండి పదో తరగతి వరకు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు నవంబర్ 30లోగా తమ పేర్లను క్విజ్ లో పోటీ చేసేందుకు నమోదు చేసుకోవాలని సూచించారు. రానున్న డిసెంబర్ 7వ తేదీన స్థానిక సత్యనారాయణ గార్డెన్స్ క్విజ్ పోటీలు నిర్వహిస్తారన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఒక పాఠశాల నుండి ఇద్దరు చొప్పున రెండు బందాలు పాల్గొనేందుకు అవకాశం ఉందన్నారు. ఈ క్విజ్ పోటీలలో జనరల్ నాలెడ్జ్ తో పాటు, ప్రపంచ, భారత దేశ చరిత్ర, కరెంట్ అఫైర్స్ తరగతి అంశాలు ఉంటాయన్నారు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రయాణ చార్జీలు చెల్లించడం జరుగుతుంద న్నారు ఈ క్విజ్ పోటీలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు విడివిడిగా నిర్వ హించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాల కొరకు కార్యాలయ పని వేళల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 0884- 6677555, 6302223156 నెంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో రిలయన్స్ హెచ్ ఆర్ పి సుబ్రహ్మ ణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఓఎన్‌జిసిని సందర్శించిన ఎస్‌పిఎఫ్ కమాండెంట్

ప్రజాశక్తి-మండపేట

మండపేటలో గల ఓఎన్‌జిసిని ఎస్‌పిఎఫ్ కమాండెంట్ డాక్టర్ కొండా నరసింహారావు గురువారం సందర్శించారు. విజయవాడ నుంచి ఇటీవల బదిలీపై వచ్చి ఎస్‌పిఎఫ్ రాజమహేంద్రవరం జోన్ కమాండెంట్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన తొలిసారి పర్యటనలో మండపేట ఓఎన్‌జిసి కి చెందిన జిజిఎస్‌ను సందర్శించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన ప్రాంగణంలో మామిడి మొక్కను నాటారు. ఎస్‌పిఎఫ్ సిబ్బంది యొక్క పని తీరును పరిశీలించి తగు సూచనలు అందజేశారు. అనంతరం ఓఎన్‌జిసి అధికారులతో సమావేశమై ఎస్‌పిఎఫ్ తమ సంస్థకు కల్పిస్తున్న పటిష్ఠమైన భద్రత ఏర్పాట్లను వివరించారు. ఆయన వెంట డిఎస్‌పి ఒ.కష్ణయ్య, ఇన్‌స్పెక్టర్ నక్కా సత్యనారాయణ ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్ సచివాలయం, శాసనసభ, హైకోర్టు, విమానాశ్రయాలు, విద్యుత్తు, జల ప్రాజెక్టులు, నగదు నిల్వల కేంద్రాలు, తిరుపతి, విజయవాడ, శ్రీకాళహస్తి, శ్రీశైలం, అన్నవరం, సింహాచలం వంటి ప్రధాన దేవాలయాలకు, ఓఎన్‌జిసి వ్యవస్థకు, ప్రముఖుల వ్యక్తిగత భద్రత, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం భద్రత కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు


డాక్టర్ కెఎన్.రావును సత్కరిస్తున్న దృశ్యం

ఆయనను సాలువతో సత్కరించారు.**రాజోలు** విజయవాడ నుంచి ఇటీవల బదిలీపై వచ్చి ఎస్‌పిఎఫ్ రాజమహేంద్రవరం జోన్ కమాండెంట్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కొండా నరసింహారావు తొలిసారి తన పర్యటనలో భాగంగా గురువారం మోరి మరియు అడవిపాలెం ఓఎన్‌జిసి, జిసిపి సందర్శించారు. ముందుగా ఎస్‌పిఎఫ్ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి ప్రాంగణంలో మొక్కను నాటారు. తదుపరి ప్లాంటును సందర్శించి అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఎస్.పి.ఎఫ్ సిబ్బంది యొక్క పని తీరును పరిశీలించి తగు సూచనలు జారీచేశారు.

నెలాఖరుకు భూ రీ సర్వే ప్రక్రియ పూర్తిచేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు- భూ రక్ష రీసర్వే కు సంబంధించి రెండో దశ గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ (సరిహద్దురాళ్ళ ఏర్పాటు) ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ సర్వే అధికారులను సిబ్బందిని ఆదేశించారు. గురువారం అమరావతి నుంచి రాష్ట్ర ప్రభుత్వ భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి.సాయి ప్రసాద్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఇంతి యాజ్‌లు 26 జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీ సర్వే తదితర అంశాల పురోగ తిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా జాయిం ట్ కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే సంబంధించిన ప్రతి ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాల సాధనకు పాటుపడాలని అధికారులను ఆదేశించారు. స్టోన్ ప్లాంటే షన్ ప్రక్రియ ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే కి సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి అవగాహన స్పష్టతతో ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు. భూ రికార్డుల స్వచ్ఛీకరణ, డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ నిర్వహణ ప్రక్రియలలో సమర్థవంతమైన నిర్వహణ చేపట్టాలని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కె.ప్రభాకర రావు, సెక్షన్ సూపరింటెండెంట్ రమణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎలుకల నిర్మూలన మందు పంపిణీ

ప్రజాశక్తి-అంబాజీపేట

పి.గన్నవరం సబ్ డివిజన్ పరిధిలో 6249 హెక్టార్లకు సామూహిక ఎలుకల నిర్మూలనకు 68 కిలోల మందు సిద్ధం చేశామని పి.గన్నవరం ఎడిఎ ఎస్‌జెవి రామ్మోహనరావు గురువారం తెలిపారు. పి.గన్నవరం లో 2971 హెక్టార్లకు 32 కిలోలు, అంబాజీపేట 1694 హెక్టార్లకు 18 కిలోలు, బ్రోమోడయోలిన్ ఎలుకల నిర్మూలన మందు శుక్రవారం పంపిణీ కి సిద్ధం చేశామన్నారు. **మామిడికుదురు** మండల పరిధిలో ఉన్న గ్రామాల్లో ఆర్‌బికె ల వద్ద ఈ నెల 22 న సాముహిక ఎలుక నిర్మూలన కార్యక్రమం నిర్వహించబడునని వ్యవసాయాధికారి బి.మదుల గురువారం తెలిపారు. **కాట్రేనికోన** సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంపై డిఆర్‌సి టెక్నికల్ ఎఒ మనోహర్, విఎఎ, విహెచ్ఎలకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఎఒ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-రామచంద్రపురం

పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఎంపిపి అంబటి భవాని అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పౌష్టికాహార మాసోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అనంతరం సామూహిక శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గాధంశెట్టి శ్రీదేవి, సిడిపిఒ వరాహ లక్ష్మి, ఎంపిడిఒ సలట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అసలు రాజ్యాంగమే అమలులో మాయం అయ్యింది కదరా బాబూ..!!

కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ తరలించాలి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

వన్నె చింతలపూడి గ్రామ పంచాయతీ వెనుక జై భీమ్ నగర్ జగనన్న కాలనీ లో లబ్ధిదారులు గురువారం ఆందోళనలు చేశారు. ఈ సందర్భంగా ఆందోళన చేపట్టడానికి గల కారణాలను వారు వివరించారు. కాలనీలో కరెంటు స్తంభాలకు నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ హై వోల్టేజ్ లైన్ వల్ల అక్కడి ప్రజలకు పెను ప్రమాదం జరిగేలా ఉందంటున్నారు. రోడ్డు కు ఆనుకొని ఉన్న ఇళ్ళ నిర్మాణం కి పక్కనే విద్యుత్ హై వోల్టేజ్ లైన్ ఉండటం వల్ల ఆటంకం అలాగే ప్రమాదం అంటున్నారు.నిత్యం పిల్లలు తిరిగే చోటు అవ్వడం వల్ల ప్రమాదం పొంచిఉందని జగనన్న కాలనీ లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతం నుంచి ఉన్న ఇళ్లకు అనుకుని జగనన్న కాలనీ ఉండటం వల్ల పాత ఇళ్లకు కొత్తగా కట్టుకునే ఇళ్లకు మధ్య రోడ్డు ఏర్పాటు చేశారు. అయితే కాలనీ రోడ్డుకు అనుకుని కరెంట్ స్తంభాలు వేశారు. ఇరువైపులా ఇళ్ళకు అనుకుని ఉన్న కరెంట్ స్తంభాలకు ట్రాన్స్‌ఫార్మర్స్ వేయడం వల్ల పెను ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని, ఎవరికైనా ప్రమాదం జరిగితే విద్యుత్


ఆందోళన చేస్తున్న జగనన్న కాలనీ లబ్ధిదారులు

అధికారులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తమ ఇళ్ళ పై నుంచి వెళ్లిన విద్యుత్ లైన్ ల వల్ల ఏ సమయంలోనైనా ప్రమాదం జరుగుతుందని ఆందోళన చెందుతున్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి హై వోల్టేజ్ లైన్, ట్రాన్స్ఫార్మర్ ను వెంటనే ఖాళీగా ఉన్న చోటకు తరలించాలంటూ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరసనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో రేవు మధుబాబు,పరమట శ్రీను,కుంచె బాలయోగి, కందికట్ల రాంబాబు, దాసరి వెంకటలక్ష్మి, పరమట గౌరి, కందికట్ల మహాలక్ష్మి, రేవు శ్రీ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం


కామనగరువులో సందీప్ కుటుంబసభ్యులకు సాయం


రాజమహేంద్రవరంలో రబ్బాని కుటుంబసభ్యులకు సాయం

ప్రజాశక్తి-యంత్రాంగం

బాధిత కుటుంబాలకు పలువురు గురువారం ఆర్థిక సాయం అందజేశారు.

అమలాపురం రూరల్ అమలాపురం మండలం కామనగరువు పంచాయితీ చిట్టమ్మ చెరువు కు చెందిన దోనిపాటి సందీప్ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న విషయం తెలిసిందే. నిరుపేద కుటుంబం కావడంతో ఇప్పటికే అప్పులు చేసి వైద్యం కొనసాగిస్తున్నారు. అమలాపురం విఒఎ, మండల సమాఖ్య సభ్యుల సహకారం తో గురువారం ఎపిఎం వెంకట రమణ చేతులు మీదగా సందీప్ కుటుంబ సభ్యులకు రూ.18,500 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ కుటుంబ సభ్యులు వెంకటరమణ కు కతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, రోహిణి, కళావతి, రజినీ తదితరులు పాల్గొన్నారు. **మండపేట** ఆంధ్ర రాష్ట్ర ఎలక్ట్రికల్ వర్కర్స్ అండ్ కాంట్రాక్టర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన ఎలక్ట్రీషియన్ షేక్ రబ్బానీ కుటుంబ సభ్యులకు రూ. 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రాజమహేంద్రంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రబ్బానీ కుటుంబాన్ని ఆదుకోవడంలో భాగంగా ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ నాయకులు మహమ్మద్ అమీర్ హంజా, కళ్ళేపల్లి శ్రీనివాసరావు, కంతేటి శివ రామారావు, యడ్ల సత్యకుమార్, కాసిమ్, బత్తిని సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి నంది నాటక పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఎపి ప్రభుత్వ చలనచిత్ర, టివి మరియు నాటక రంగ అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ నెల మొదటి వారంలో నిర్వహించబోయే 22వ నంది నాటక పోటీలకు తాను ఎంపికైనట్టు కె. .గంగవరం మండలం అద్దంపల్లి జెడ్‌పి హైస్కూల్ హెచ్ఎం పి. శ్రీనివాసు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పద్య నాటక విభాగంలో నంది అవార్డుల కోసం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 28 నాటక సమాజాలు పోటీ పడ్డారన్నారు. అందులో తుది పోటీలకు 10 పద్యనాటకాలను ఎంపిక చేశారని, వాటిలో కాకినాడకు చెందిన సీతారామాంజనేయ నాట్యమండలి వారు ప్రదర్శించిన సీతా కల్యాణం అనే పౌరాణిక రంగస్థల పద్య నాటకం నంది నాటకోత్సవాల్లో తుది ప్రదర్శనకు ఎంపికైందని అన్నారు. ఆ నాటకంలో తాను దశరథుని పాత్ర పోషిస్తున్నానని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసును కె.గంగవరం మండలం విద్యాశాఖ అధికారులు ఎ.నాగరాజు, సిహెచ్.ఆంజనేయులు, అద్దం పల్లి గ్రామ సర్పంచ్ చింతపల్లి లక్ష్మి, అద్దంపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

సాంఘిక పరివర్తనకు గురజాడ కృషి


ముమ్మిడివరంలో విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం


అమలాపురం బాలికల ఉన్నత పాఠశాల్లో గురజాడ జయంతి

ప్రజాశక్తి అమలాపురం

తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు మహాకవి గురజాడ అప్పారావు కృషి చేశారని అని అమలాపురం బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.విజయ కుమారి అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల్లో గురువారం ఐద్వా జిల్లా కార్యదర్శి నాగ వరలక్ష్మి అధ్యక్షతన హెచ్ఎం విజయ కుమారి ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ గురజాడ అప్పారావు రచించిన కన్యాశుల్కం నాటకం ఎంతో గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యకర్తలు వి.దుర్గ భవాని, కె.జ్యోతి, పిఎస్ఎన్ తదితరులు పాల్గొన్నారు.**మండపేట** స్థానిక సంగమేశ్వర కాలనీలోని ఎంపిపి పాఠశాల్లో మహాకవి, సంఘసంస్కర్త, గురజాడ అప్పారావు 161వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు మానవహారం నిర్వహించి దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులే అని నినాదించారు. గురజాడ అప్పారావు వేషధారణలో విద్యార్థి అందర్నీ ఆకట్టుకున్నాడు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్, శేషారత్నం, విద్యార్థులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** గురజాడ అప్పారావు జయంతినిపురస్కరించుకొని జనవిజ్ఞాన వేదిక తూర్పుగోదావరి జిల్లా పిలుపుమేరకు ముమ్మిడివరం మండలం ముమ్మిడివరం బాలురు మరియు బాలిక ఉన్నత పాఠశాల యందు గురజాడ వారి దేశభక్తి గేయం గురించి విద్యార్థులకు వివరించారు. వారికి గేయాలాపన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశమునకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వీర హనుమంతరావు, సిహెచ్ పరిమళ అధ్యక్షతన వహించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు జనపల్లి సత్యనారాయణ ,జిల్లా చెకుముకి కన్వీనర్ అన్న అబ్దుల్ గారు పాల్గొని ప్రసంగించారు. అనంతరం గేయాలపన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్‌భవతో ఆరోగ్య పరిరక్షణ

ప్రజాశక్తి-ఆలమూరు

గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకై కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సువర్చల నాయుడు అన్నారు. గురువారం గుమ్మిలేరులో ఇప్పటివరకు మంజూరైన 83 ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను ఆమె పర్యవేక్షణలో సర్పంచ్ గుణ్ణం రాంబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ హెల్త్ కార్డు ఉన్నవారు చిన్న వ్యాధుల నుంచి గుండె వ్యాధుల వరకు సుమారు 1886 వ్యాధులకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలను పొందవచ్చన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే తపనతో కేంద్రం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ హెల్త్ కార్డు ఉన్నవారు దేశంలో ఎక్కడైనా వైద్య సేవలు పొందవచ్చని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు. **అంబాజీపేట** వాకలగరువులో సర్పంచ్ మద్దింశెట్టి సుబ్బారావు ఆధ్వర్యంలో అంబాజీపేట పిహెచ్‌సి వైద్యాధికారి కెఎన్.శ్రీనివాస్ గురువారం ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా వైద్యసేవలు నిర్వహించి మందులు అందజేశారు. నందంపూడి స్కూల్ లో సర్పంచ్ పితాని మంగాదేవి వీరాస్వామి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష పథకంలో భాగంగా కంటి వైద్య నిపుణులు ప్రభాకర్ స్కూల్ పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి సిహెచ్ఒ బి.అప్పారావు, హెల్త్ అసిస్టెంట్ జెవిఎస్ఆర్.ప్రసాద్, ఎంఎల్‌హెచ్ పి.సుభాషిణి, వసంత, డిఇఒ రాజకుమారి, ఎఎన్ఎమ్ లు గౌరీశ్వరి, జయంతి, వైద్యసిబ్బంది, హెచ్ఎం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


కార్డుల పంపిణీలో సర్పంచ్ రాంబాబు, వైద్యులు సువర్చల

వాలంటీర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలంలోని పలు గ్రామాలలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు గురువారం మండల అధికారులు తెలిపారు. ఈ మేరకు మండలంలోని ఎ.వేమవరం, జి.అగ్రహారం, నడిపూడి, పేరూరు గ్రామాలలో ఒక్కొక్కటి చొప్పున వాలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన వారందరూ ఈనెల 21 నుంచి 23 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.


ఎగ్జిబిషన్ లోగోలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

23 నుంచి 'రాజారత్న'లో జాతీయస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురంలోని రాజారత్న కిట్స్ కళాశాల్లో ఈనెల 23 నుంచి జాతీయ సైన్స్, ఇంజినీరింగ్ ఇన్నోవేషన్ మోడల్స్ ఎగ్జిబిషన్ జరుగనుందనీ డైరెక్టర్ పవన్, ప్రిన్సిపల్ రవిధర్‌లు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. కోనసీమ ప్రాంతం లో రీసెర్చ్ నాగరికతపెంపొందింప చేయడానికి, రాజారత్న ట్రస్ట్ ఈ బృహత్ పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. వివిధ సంస్థల నుంచి వచ్చిన మోడల్స్‌ను ఇందులో ప్రదర్శిస్తారన్నారు. అన్ని కళాశాలల నుంచి సందర్శకులను ఆహ్వానించారన్నారు. ముఖ్యఅతిథిగా, రిలయన్స్ కాకినాడ అధినేత టి.విశ్వనాథ్ విచ్చేస్తారన్నారు. కోన సీమ విద్యార్థుల కు, స్ఫూర్తి దాయకం గా వున్న ప్రాజెక్ట్ లను న్యాయ నిర్ణేతలు ఎంపిక చేస్తారన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు వ్యవసాయానికి అవసరమైన కొత్త రకాల పరికరాలను రూపొందించారన్నారు. ఎగ్జిబిషన్లో వీటిని ప్రదర్శిస్తామని కళాశాల విద్యార్థులు విలేకరులకు వివరించారు. కార్యక్రమంలో ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొని తగు సందేశా లు ఇవ్వాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బేసిక్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ

ప్రజాశక్తి-అమలాపురం

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అమలాపురం విభాగం వారు అక్టోబర్ 1వ తేదీన ఒక్కరోజు బేసిక్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ మాన్యు వల్ కార్యక్రమం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి.ఎస్ శర్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబర్ ఒకటో తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశామని అన్నారు. శిక్షణానంతరం శిక్షణ సంబంధించిన ధ్రువపత్రాలను శిక్షణ పొందిన వారికి అందిస్తామని అన్నారు. ఈ శిక్షణలో పాల్గొనదలచిన, శిక్షణ పట్ల ఆసక్తి గలవారు ఈ నెల 28వ తేదీ లోపు శిక్షణ రుసుము రూ.900 చెల్లించి పేరును నమోదు చేసుకోవాలన్నా రు. శిక్షణ పొందాల్సిన అభ్యర్థులు సెల్ నెంబర్‌లో 94401 18712 రెడ్ క్రాస్ కార్యదర్శి పిఎస్.శర్మను సంప్రదించాలని అన్నారు

నేరాలు ఘోరాలు

సారా కేసులో ఇద్దరికి రిమాండ్

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని చిక్కాలపాలెం, కలవలపల్లి గ్రామాల్లో సెబి ఎస్ఐ సతీష్ సిబ్బందితో కలిసి గురువారం ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడుల్లో నాటుసారా కేసుల్లో ముద్దాయిలుగా ఉండి పరారైన చిక్కాలపాలెంకు చెందిన పిల్లి ప్రేమ కుమార్, కలవలపల్లికి చెందిన జాను విష్ణులను అదుపులోకి తీసుకున్నారు. వీరిపై నమోదు అయిన కేసుల్లో నిందుతులుగా కోర్టులో హజరుపర్చగా వారికి న్యాయమూర్తి రిమాండ్ విధించారని సెబి సిఐ ఈటివివి సత్యనారాయణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - దేవరపల్లి

యర్నగూడెంలో గండి చెరువు వద్ద గురువారం ఉదయం నల్లజర్ల వైపుగా వెళ్తున్న బొలెరో వాహనాన్ని హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రయాణికులకు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. బస్సులో ఉన్న కొందరికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని స్థానికులు 108 వాహనంలో గోపాలపురం వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తేలు కుట్టిన బాలిక మృతి

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని రంప ఎర్రంపాలెం గ్రామానికి చెందిన నూకతట్టు తబిత(6)ను మంగళవారం తేలు కుట్టడంతో తీవ్ర అస్వస్థతకు లోనైన ఆ బాలిక కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స గురువారం మృతి చెందింది. రంప ఎర్రంపాలెం గ్రామానికి చెందిన నూకతట్టు శ్రీను, ప్రశాంతి దంపతుల కుమార్తె నూకతట్టు తబిత (6) మంగళవారం ఉదయం ఇంటిదగ్గర ఆడుకుంటున్న సమయంలో తేలు కుట్టింది. దీంతో ఆ బాలికను గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. అయితే అప్పటికే ఆ బాలిక ఆరోగ్యం విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గత మూడు రోజులుగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ బాలిక గురువారం మృతి చెందింది. అల్లారుముద్దుగా పెంచుకున్న తన కుమార్తె తబిత మతి చెందడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

హత్య కేసులో నిందితుని అరెస్టు

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి బాడవ పల్లవపాలెంలో ఈనెల 17న జరిగిన కొల్లు సాయికుమార్ హత్య కేసులో నిందితులు ఇద్దరిని గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు నగరం ఎస్ఐ సురేష్ తెలిపారు. పి.గన్నవరం సిఐ ప్రశాంత్ కుమార్ ఆద్వర్యంలో కేసు దర్యాప్తు నిర్వహించి మతుడు సాయికుమార్ భార్య కొల్లు రాజేశ్వరి, ఆమెకు సహకరించిన కొల్లు వెంకటేష్‌లను నిందితులుగా గుర్తించి అరెస్టు చేసినట్లు తెలిపారు.

వేటకు వెళ్లిన మత్స్యకారుడు మృతి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

స్థానిక దుమ్మలపేటకు చెందిన తిక్కాడ రాజు(42) బుధవారం సముద్రంలోకి వేటకు వెళి గురువారం తెల్లవారు జామున వల లాగుతున్న క్రమంలో కాలు జారి సముద్రంలో పడి ప్రాణాలు కోల్పోయాడు. ఇటీవల కాలంగా చేపల వేట లేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కారణంగా మరమ్మత్తులో ఉన్న బోటును రిపేర్ చేయించుకుని వేటకు సిద్ధపడ్డారు. తానే స్వయంగా బోటులో కుమారుడుతో కలిసి వేటకు వెళ్ళి వచ్చిన ఆదాయంతో అప్పులు తీర్చాలనీ తోటి మిత్రులతో అన్నాడని సమాచారం. అనుకోని రీతిలో గురువారం ఉదయం సముద్రంలో వేట సాగిస్తూ ప్రాణాలు కోల్పోయాడు. మత్స్యకార నాయకుడే కాకుండా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా ఉన్నాడు. రాజు మరణ వార్త విన్న వెంటనే మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, నగర టిడిపి అధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ కార్పొరేటర్ తుమ్మల సునీత, మల్లిపూడి దీపిక, తుమ్మలపల్లి రమేష్ పలువురు టిడిపి నాయకులు కుంభవిషకం రేవు వద్దకు చేరుకుని రాజు భౌతిక గాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పదవ డివిజన్ టిడిపి నాయకులు తుమ్మల రమేష్ మాట్లాడుతూ రాజు మరణం టిడిపికి తీరని లోటన్నారు. వేటవృత్తినే ఆధారంగా చేసుకుని జీవితం సాగిస్తున్న మత్స్యకారుల జీవితానికి రక్షణ లేకపోవడం దారుణం అన్నారు. ఆపద సమయంలో ఆదుకునేందుకు ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా ముందుకు రాకపోవడం మత్స్యకారులకు తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు. పేద మత్స్యకారుడైన తిక్కాడ రాజు మరణంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిందని ఆ కుటుంబానికి ఆధారం లేకుండా పోయిందన్నారు.

గుర్తు తెలీని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - గండేపల్లి

మురారి గ్రామ శివారులో పోలవరం కాలువలో గురువారం గుర్తు తెలియని మృతదేహం లభించింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఎఎస్ఐ చంద్రశేఖర్ సిబ్బందితో కలిసి సంఘటనా ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీయించారు. మృతుడు రెడ్ కలర్ ఫుల్ హాండ్స్ షర్టు, బ్లూ గీతలున్న షార్టు వేసుకుని ఉన్నాడని, వ్యక్తి వయస్సు 50 నుంచి 60 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించామని, ఆచూకీ తెలిసిన వారు సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

కౌలు రైతుకు ఎఎంసి ఛైర్మన్ పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లరేవు

పంట చేలో పురుగుమందు పిచికారీ చేస్తూ అస్వస్థతకు గురై కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న కౌలు రైతు పువ్వల గణేశ్వరరావును ముమ్మిడివరం ఎఎంసి ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ గురువారం పరామర్శించారు. ఈనెల 19న గణేశ్వరరావు పొలంలో పసరు పురుగు నివారణకు పురుగుమందు పిచికారి చేస్తూ అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. కౌలు రైతుకు శివన్నారాయణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట కూరాటి శ్రీకష్ణ, దడాల వెంకటరమణ, సువర్ణలత, నాగార్జున ఉన్నారు.

ఎన్‌జిటి ఆదేశాలకు అనుగుణంగా సంస్కరణలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) ఆదేశాలకు అనుగుణంగా పలు సంస్కరణలు అమలు చేస్తున్నామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు చెప్పారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ(లీగల్ సర్వీసెస్ అథారిటీ) ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తడి పొడి చెత్త సేకరణ, చెత్తను ప్రోసెసింగ్ చేయడం, ఘనవ్యర్థ పదార్థాలు నిర్వహణ సహా ఆయా అంశాలపై అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ ప్రతినిధి డాక్టర్ వసంత మాట్లాడుతూ సంస్థ పర్యవేక్షణలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజల్లో ఎన్‌జిటిపై అవగాహన కల్పించేందుకు కళాశాలలు, పాఠశాలల్లో



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఇఇ మాధవి, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు అధికారులు పాల్గొన్నారు.

తెరచుకున్న రొయ్యల కంపెనీలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగిలో రొయ్యల కంపెనీలు కాలుష్య కారకాలుగా మారాయని ఇటీవల పలువురు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో మూడు రోజులుగా మూసివేసిన రొయ్యల కంపెనీలు గురువారం తెరుచుకున్నాయి. రొయ్యల శుద్ధి కేంద్రాల నిర్వహకులతో పాటు ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్, కలెక్టర్ కృతికా శుక్లా ను గురువారం కలిసి రొయ్యల కంపెనీ యజమానుల కష్టాలను తెలియజేశారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి తక్కువ ఖర్చుతో కూడిన శుద్ధి చేస్తే విధానం పొల్యూషన్ బోర్డు ద్వారా సూచిస్తామని అన్నారు. కోరంగి కాలువను డ్రైనేజీగా మార్చిన జిఒకు సంబంధించిన సమాచారం పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సత్యనారాయణ పెసింగి అంజి బాబు, సంగాడి రాజు, రామరాజు, కర్రి రాజు, విజయ్, ధర్మ, వేమా ,రమణ, దాసు తదితరులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్‌పై ఆరోపణలు సరి కాదు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై ఆరోపణలు సరికాదని పలువురు జనసేన నాయకులు అన్నారు. గురువారం స్థానిక ఎల్‌బి నగర్‌లో జనసేన నాయకులు చిక్కాల దొరబాబు, కాకినాడ సిటీ ఇన్‌ఛార్జి తోట సుధీర్ నాయకత్వంలో రెండు చోట్లా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జనసేన పార్టీ ఏ ఒక్క కులానికి సంబంధించిన పార్టీ కాదన్నారు. బీద, బలహీన వర్గాలకు సమాన ప్రాతినిధ్యం ఇస్తుందని తెలిపారు. కాకినాడలో బుధవారం కొంతమంది కాపులు టిడిపి జనసేన పొత్తులపై స్పందిస్తూ ఆ పొత్తుకు తాము వ్యతిరేకమని చెప్పడం వెనక అనేక దురుద్దేశాలు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో చింతపల్లి బన్నీ, చొక్కపల్లి చంటి, డేగల సతీష్, నారపురెడ్డి బలరాము, చిక్కాల స్వామి దళిత నాయకులు బుంగా రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛతా హి సేవ ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

మున్సిపాలిటీలో పూర్తి స్థాయి పారిశుధ్య నిర్వహణకు గానూ 'స్వచ్ఛతాహి సేవ' కార్యక్రమాలను చేపడుతున్నట్టు మున్సిపల్ కమిషర్ జె.రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రతినిధి గంగిరెడ్డి కృష్ణమూర్తి అన్నారు. దేశవ్యాప్తంగా ఈ నెల 15వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్న 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమాన్ని స్థానిక నీలమ్మ చెరువు వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలమ్మ మంచినీటి చెరువు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య చర్యలను చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అక్టోబర్ రెండో తేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలో ఉన్న మంచినీటి చెరువులు, పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం, రాజకీయ నాయకులు, దేశ నాయకులు విగ్రహాలను శుభ్రపరచడం, దోమలు వద్ధి చెందకుండా మందుల పిచికారి, పారిశుధ్యం నిర్వహణ పై


స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు ప్రారంభిస్తున్న ప్రతినిధులు

ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రెడ్నం సునీత, యార్లగడ్డ జగదీష్, పాగా సురేష్ కుమార్, నేతల హరిబాబు, స్వయంవరపు భద్రరావు, గుబ్బల సత్య నారాయణ, శ్రీనివాసరావు, నమ్మి శ్రీనివాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్య పరిరక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

పోషకాహారం ద్వారా మహిళలు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణ సాధ్యమవుతుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ టివి.రమణమ్మ అన్నారు. గురువారం ఆర్‌బి.కొత్తూరు అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ అడ్డాల మరియమ్మ అధ్యక్షతన జరిగిన పోషకాహార మాసోత్సవ సభలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి రామారావు, అంగన్వాడీ కార్యకర్తలు కె.కుమారి, జి.వెంకటలక్ష్మి, కెకె.కుమారి, చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

13 మంది బాలలకు పతకాలు

ప్రజాశక్తి-పెద్దాపురం

కాకినాడ పిఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక అవసరాల పిల్లలకు నిర్వహించిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో పెద్దాపురం భవిత కేంద్రం విద్యార్థులు 13 మంది పతకాలు, సర్టిఫికెట్లు సాధించారని భవిత సిబ్బంది బి.దుర్గా ప్రసాద్ రెడ్డి తెలిపారు. పెద్దాపురం భవిత కేంద్రం నుంచి 15 మంది విద్యార్థులు ఈ పోటీల్లో 61 ఈవెంట్స్‌లో పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒలు ప్రభాకర్ శర్మ, విఆర్‌కె.చౌదరి, సిబ్బంది బి.ఆనందరావు బాలలను అభినందించారు.

వీరబాబు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని గుర్రప్పలెంకు చెందిన టిడిపి కార్యకర్త పడాల వీరబాబు ఇటీవలే గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వీరబాబు కుటుంబాన్ని కాకినాడ టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ గురువారం పరామర్శించారు. వీరబాబు భార్య మహాలక్ష్మి, ఇద్దరు అమ్మాయిలను పరామర్శించారు. టిడిపి అండగా ఉంటాదని ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో కోర్పు సాయి తేజ, కుంచే రామకృష్ణ, జనసేన నాయకులు పాలిశెట్టి సతీష్, పడాల రాంబాబు ఉన్నారు.

పశువుల పాక, గడ్డిమేటు దగ్ధం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని వెంగయమ్మపురంలో పశువుల పాక, గడ్డిమేటు దగ్ధమైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. అగ్నిమాపక అధికారి ఎస్.లక్ష్మణరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వెంగాయమ్మపురం గ్రామానికి చెందిన అప్పాన పెద్దకాపుకు చెందిన రెండు ఎకరాల గడ్డివాము, పశువుల గుడిసె దగ్ధమయ్యాయి. అయితే ఇది అజాగ్రత్తగా పొగత్రాగుట వల్ల ప్రమాదం సంభవించి ఉంటుందని, నష్టం రూ.1.50 వేలు ఉంటుందని లక్ష్మణరావు తెలిపారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ సతీమణి గన్ని రాజేశ్వరి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు భోజనం పంపిణీ చేశారు. గత కొద్దికాలంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సేవలందిస్తున్న తుమ్మా సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. గన్ని కృష్ణ కుమార్తె అన్నే స్మిత ఈ కార్యక్రమంలో పాల్గొని పేద రోగులకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు.

యానాం వార్తలు


దేశభక్తి గేయ ప్రతులను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

ఘనంగా గురజాడ జయంతి ఉత్సవం

ప్రజాశక్తి - యానాం

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక గిరియంపేట కామరాజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహాకవి గురజాడ 161వ జయంతి వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ఉపాధ్యక్షులు కాశీ జానకి రాముడు ముఖ్యఅతిథిగా పాల్గొని గురజాడ జీవితానికి సంబంధించిన విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం త్రిమూర్తులు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవివి సత్యనారాయణ, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యానాంలోనే ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుల పరీక్ష

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి డైరెక్టరేట్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డులో 37 ఫీల్డ్ అసిస్టెంట్ ఖాళీల భర్తీకి అక్టోబర్ 8న జరిగే ఎంపిక పరీక్ష కోసం యానాంలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతించిందని ఇన్‌ఛార్జ్ పరిపాలనాధికారి అరుల్ ప్రగాశం తెలిపారు. యానాం నుంచి ఎక్కువ మంది నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేయడంతో ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని సమాచారం పంపిందన్నారు.

వికలాంగులకు సహకారం అందిస్తాం

ప్రజాశక్తి - యానాం

దివ్యాంగులకు అన్ని విధాలా సహకారమందిస్తామని సుంకరపాలెం వరసిద్ది వినాయక వర్తక సంఘ యూనియన్ సభ్యులు ఖండవల్లి నాని అన్నారు. స్థానిక ఉమా ఎడ్యుకేషన్ అండ్ టెక్నికల్ సొసైటీ మానసిక దివ్యాంగ ప్రత్యేక పాఠశాలలో జరిగిన జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని దివ్యాంగ చిన్నారులకు కావాల్సిన 25 లీటర్ల హాట్ బాక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ అధ్యక్షుడు పులవర్తి శ్రీను, నల్లం రాము,యర్రంశెట్టి కుమార్, అడబాల శివ, నాగేశ్వరావు పుగాకు వాసు, శ్రీనివాస్, తాతారావు పాల్గొన్నారు.


లడ్డూ అందజేసిన గ్రంధి హర్ష కుటుంబ సభ్యులు

108 కేజీల లడ్డూ బహుకరణ

ప్రజాశక్తి - యానాం

స్థానిక చిల్డ్రన్స్ పార్క్ సమీపంలో ఏర్పాటుచేసిన విజయ గణపతి స్వామి వారికి గ్రంధి హర్ష కుటుంబ సభ్యులు 108 కేజీల భారీ లడ్డూను బహుకరించారు. ముందుగా లడ్డూకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, బాబి, ముత్యాల బోస్, జయ, అమత్ కుమార్ పాల్గొన్నారు.

పొగాకులో హాని పదార్థాలు తగ్గించేలా పరిశోధనలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పొగాకులో ఉన్న హానికరమైన పదార్థాలను తగ్గించేలా పరిశోధనలు సాగాలని ఐసిఎఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డికె యాదవ్ పిలుపునిచ్చారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని సిటిఆర్ఐ సెంటర్‌లో 26వ అఖిల భారత పొగాకు నెట్‌వర్క్ ప్రాజెక్ట్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సదస్సుకు సిటిఆర్ఐ డైరెక్టర్ ఎఐఎన్‌పిటి ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్ మాగంటి శేషు మాధవ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యాదవ్ మాట్లాడుతూ పొగాకులో హానికరమైన పదార్థాలు తగ్గించేలా పరిశోధన జరగాలన్నారు. ముఖ్యంగా చూయింగ్, పొగాకు రకాల్లో నాణ్యమైన పొగాకును ఉత్పత్తి చేసే దిశగా శాస్త్రవేత్తలు తమ కార్యాచరణ ప్రణాలికను రూపకల్పన చేసుకోవాలని సూచించారు. పొగాకు సాగులో యాంత్రీకరణకు ప్రాధాన్యత ఇస్తూ అధిక దిగుబడులు సాధిస్తూ సాగు ఖర్చును తగ్గించుకోవాలని వివరించారు. ఈ



సాంకేతిక ప్రచురుణలను విడుదల చేస్తున్న శాస్త్రవేత్తలు

సదస్సులో దేశంలోని 14 కేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎ.శ్రీధర్‌బాబు, ఐసిఎఆర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రేణు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-అమలాపురం

టిడిపి అధినేత, మాజీ సిఎం నారా చంద్రబాబు అరెస్ట్‌పై అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ఆ పార్టీ శ్రేణులు మెట్ల స్వగృహం వద్ద 9 వ రోజు గురువారం రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో అసెంబ్లీ నియోజకవర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఈతకోట నాగేశ్వరావు అధ్యక్షతన పార్టీ అబ్జర్వర్ పెచ్చేట్టి బాబు, రాష్ట్ర టిడిపి నాయకులు మెట్ల రమణబాబు,పెచ్చేట్టి చంద్రమౌళి రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్నారు. అనంతరం ఆనందరావు మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు తిక్కరెడ్డి నేతజి,రూరల్ అధ్యక్షులు మల్లుల పోలయ్య, అల్లవరం అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మట్టా మహాలష్మి ప్రభాకర్, జిల్లా ఉపా అధ్యక్షులు బడుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాలగుమ్మిలో పొలంబడి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

పాలగుమ్మి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కె.ధర్మ ప్రసాద్ ఆధ్వర్యం లో గురువారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు సూచనలు, సలహాలు అందజేశారు. సామూహిక ఎలుకల నివారణా కార్యక్రమం లో భాగంగా 100 శాతం రాయితీతో ప్రభుత్వం ఎలుకల మందు బ్రో మోడయోలోన్ నేడు మండలం లోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో పంపిణీ చేస్తారన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'దిశ' యాప్ పై అవగాహన

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండల పరిధిలోని కందికుప్ప జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు దిశ డిఎస్‌పి సుంకర మురళీ మోహన్ అవగాహనా సదస్సు నిర్వహించారు. హెచ్ఎం టి.వేంకటేశ్వర రావు అధ్యక్షతన ఈ సదస్సు గురువారం నిర్వహించారు. డిఎస్‌పి మురళీమోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దిశ యాప్‌ను మొబైల్స్‌లో డౌన్‌లోడు చేసుకోవాలన్నారు. ఆపద సమయంలో దిశ యాప్ నుంచి ఎస్ఓఎస్ ద్వారా పోలీసులకు సమాచారం పంపిస్తే వెంటనే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని రక్షణ కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ టి.శ్రీనివాస్, దిశ ఎఎస్ఐ రషీద, మహిళ పోలీసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల సర్వే పరిశీలన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గొల్లవిల్లి లో జరుగుతున్న ఇంటింటా ఓటర్ల సర్వేను గురువారం జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి తో కలిసి పరిశీలించారు.ఓటర్ల నమోదు ఫారం-6,ఫారం-8 లతోపాటు మరణించిన వారు శాశ్వతంగా ఊరు వదిలి వెళ్లిన వారు వంటి వారి వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని బిఎల్ఒలను ఆదేశించారు. ఎంఆర్ఐ, ఎంవి. రమణ, విఆర్ఒ చంద్రశేఖర్ ఉన్నారు.

సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యార్ధి దశ నుంచే సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అలవాటు చేసుకోవాలని కమిషనర్ కె.దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఫ్యూచర్ కిడ్స్ పాఠశాల పిల్లలతో కలిసి పుష్కర్ ఘాట్ శుభ్రం చేసే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం నగరంలో "స్వచ్ఛతా హి సేవా", "ఇండియన్ స్వచ్ఛలీగ్ " 2.0 కార్యక్రమాలను నిర్వహి స్తున్నట్లు చెప్పారు. అక్టోబర్ ఒకతో తేదీ వరకూ నగరంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికను రూపొంది ంచినట్లు తెలిపారు. ఆ ప్రణాళిక ప్రకారం నగరంలో ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్లు, పర్యాటక ప్రదేశాలను శుభ్రం చేస్తామన్నారు. ప్రజలు స్వచ్ఛంధంగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఫ్యూచర్ కిడ్స్ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చుల కోసం చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామానికి చెందిన మెరిపో దిలీప్ ఆరోగ్యానికి సంబంధించి వైద్య చికిత్స కోసం రూ. లక్ష చెక్కును కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పంపిణీ చేశారు. ఈ నెల 16న సిఎం జగన్మోహన్ రెడ్డిని దిలీప్ తల్లి మెరిపో ప్రియాంక కలిసి తన బిడ్డ ఆరోగ్యం, వైద్య అవసరాలను వివరించారు. సిఎం ఆదేశాల మేరకు కలెక్టర్ రూ.లక్ష చెక్కుతోపాటు, వైఎస్ఆర్ పెన్షన్ పథకం ద్వారా ప్రతి నెల రూ.3 వేలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

డిసెంబర్‌లోగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ నిర్మాణం కోసం ఫేజ్ -2 కింద జిల్లాకు కేటాయించిన 14,009 ఇళ్లను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత ఆదేశించారు. కలెక్టర్ విడిది కార్యాలయం నుంచి హౌసింగ్, ఎంపిడిఒలతో జూమ్ కాన్ఫరెన్స్‌ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవీలత మాట్లాడుతూ ఫేజ్ -1 కింద జిల్లా 19,929 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. రెండో దశలో జిల్లాకు 14,009 ఇళ్ళను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు చెప్పారు. ఇప్పటికే పనుల్లో పురోగతి ఉన్నా ఇళ్ళ నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇళ్ల పురోగతిపై సమీక్ష చేస్తూ, బేస్‌మెంట్ స్థాయిలో 11,423, సెమి బేస్‌మెంట్ స్థాయిలో 1,850, రూఫ్ కంప్లిషన్ స్థాయిలో 736 ఉన్నట్లు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

వైసిపి ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తోందనిరాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ అన్నారు. ఉప్పలగుప్తం పంచాయతీ పేరాయిచెరువు, ఆదిలక్ష్మిపురం, ఏటిమెరక గ్రామాల్లో గురువారం నిర్వహించిన గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ పాల్గొని ఇంటింటికీ వెళ్లి వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా పలువురు సమస్యలను డాక్టర్ శ్రీకాంత్ దష్టికి తీసుకురాగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు.తొలుత గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహాలకు డాక్టర్ శ్రీకాంత్, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, స్థానిక సర్పంచ్, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, వైసిపి రైతు విభాగం మండల అధ్యక్షుడు చిక్కం బాలయ్య, బిసి సెల్ విభాగం మండల అధ్యక్షుడు యనమదల పల్లంరాజు, యువజన విభాగం మండల అధ్యక్షులు ఓగూరి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని నిరసన

ప్రజాశక్తి-రావులపాలెం

ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని రావులపాలెం మండలం గోపాలపురం జాతీయ రహదారిపై కొత్తపేట నియోజకవర్గ ఎంఎస్‌పి ఇంఛార్జి గంధం యాకోబు మాదిగ అధ్యక్షతన గురువారం నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా రావులపాలెం పోలీసులు పలువురు మహాజన సోషలిస్ట్ పార్టీ, ఎంఆర్‌పిఎస్ నాయకులను గహనిర్బంధం చేశారు. జిల్లా ఎమ్ఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ ఇంచార్జ్ వల్లూరి సత్తిబాబు మాదిగను జాతీయ రహదారిపై నిర్బంధించి రావులపాలెం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

అలాగే రావులపాలెం మండల ఎంఎస్‌పి అధ్యక్షుడు కాపా నాగరాజు మాదిగను, రావులపాలెం మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు తొత్తరమూడి శ్రీనివాస్ మాదిగను వారి వారి ఇళ్ల వద్ద హౌస్ అరెస్టులు చేశారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆత్రేయపురం మండల ఎమ్ఆర్‌పిఎస్ అధ్యక్షుడు రాచర్ల అరుణ్ కుమార్ మాదిగ, ఆత్రేయపురం మండల ఎంఎస్‌పి అధ్యక్షుడు ముప్పిడి పండు, ఆత్రేయపురం మండల ఎంఎస్‌పి కార్యదర్శి పోసిపోయిన రాజు తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.